## అభివృద్ధి పనుల కోసం అధికారుల పర్యటన



ఐబీ స్థలాన్ని పరిశీలిస్తున్న పీఆర్ డీఈ, ఏఈ, నాయకులు

బొంరాస్‌పేట, జనవరి 19: బొంరాస్‌పేట మండల కేంద్రంలో అభివృద్ధి పనులను చేపట్టడానికి సర్పంచ్ జయమ్మ ఆధ్వర్యంలో నాయకులు, పీఆర్ డీఈ నాగేశ్వర్ చారి, ఏఈ రవికిరణ్ శుక్రవారం గ్రామంలో పర్యటించారు. ఎక్కడెక్కడ సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కమ్యూనిటీ హాళ్లు, వీధి దీపాలు, ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమో గుర్తించారు. అభివృద్ధి పనుల కోసం అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు అధికారులు, నాయకులు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ అభివృద్ధి కోసం కడాను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా అన్ని మండలాల్లో అవసరమైన అభి వృద్ధి పనులను గుర్తించి వాటికి వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశం ఉన్నట్లు సమాచారం. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, నాయకులు వీరేశలింగం, రాంచంద్రారెడ్డి, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని హామీలను అమలు చేస్తాం

◆ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

బషీరాబాద్, జనవరి 19: ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కంసాన్‌పల్లి, ఎక్మాయి, మంతన్‌గౌడ్, అల్లాపూర్, జమ్లానాయక్‌తండా, దామర్‌చేడ్, వాల్యానాయక్ తండా, నంద్యానాయక్‌తండా, కొత్లాపూర్, మల్కాన్‌గిరి, రెడ్డిఘణపూర్, మంతట్టి గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్న అర్హులందరికీ పథకాలను అందజేస్తామన్నారు. నాపై నమ్మకం ఉంచి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు, పార్టీ శ్రేణులకు రుణపడి ఉంటానన్నారు. సమస్యలు లేని గ్రామాలను తయారు చేయడమే తన ముందున్న ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. మంచి పాలనను అందించి, ప్రజలకు ఉత్తమ సేవలందించడమే తమ లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, మాజీ ఎంపీపీ వెంకటేశ్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి యువతి మృతి



లక్ష్మి (ఫైల్)

దోమ, జనవరి 19 : వైద్యం వికటించి ఓ యువతి మృతి చెందింది. ఈ ఘటన దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలేపల్లి గ్రామంలో జరిగింది. బాధిత కుటుంబ స భ్యులు తెలిపిన వివరాలు.. పాలేపల్లికి చెందిన శివనిగారి చంద్రయ్య, నర్సమ్మ దంపతుల కుమార్తె లక్ష్మి (18) పరిగి మండలంలోని జాఫర్‌పల్లిలోని మాడల్ స్కూల్‌లో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నది. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ఇంటి కొచ్చిన యువతి బుధవారం అస్వస్థతకు గురికావడంతో మండల కేంద్రంలోని ఆర్ఎంపీ డాక్టర్ శివరాం దగ్గర చూయించుకొని, ఆయన రాసిన మందులను వాడారు. ఎంతకీ తగ్గకపోవడంతో మళ్లీ ఆ డాక్టర్ దగ్గరికే వెళ్లి చూయించుకున్నారు. అస్వస్థత తీవ్రం కావడంతో ఆ యువతిని పరిగి ప్రభుత్వ దవాఖానకు తరలించే క్రమంలో మృతి చెందింది. తమ కుమార్తె మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి ఎస్సై శ్రీశైలం తెలిపారు.

## ఉపాధ్యాయ సంఘాలు బాధ్యతతో పని చేయాలి



పీఆర్‌టీయూ క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో రాంరెడ్డి

బొంరాస్‌పేట, జనవరి 19 : ఉపాధ్యాయ సంఘాలు సిద్ధాంతాలకు కట్టుబడి బాధ్యతతో పని చేయాలని ఎంఈవో రాంరెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయం ఆవరణలో పీఆర్‌టీయూ, యూటీఎఫ్, తపస్ నూతన సంవత్సరం క్యాలండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘాల బాధ్యులు కృషి చేయాలని కోరారు. సంఘాలు బలోపేతమైనప్పుడే వాటి ఆశయాలు నెరవేరుతాయని అన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిల్‌కుమార్, శశిధర్, యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, గోపాల్, తపస్ అధ్యక్షుడు వెంకటేశ్, నాయకుడు బాకారం చంద్రశేఖర్, ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం హరిలాల్, చౌదర్‌పల్లి హెచ్‌ఎం శ్రీహరిరెడ్డి, పీడీ పాపిరెడ్డి, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.



విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

## గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో స్వీకరించాలి

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జనవరి 19: క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో స్వీకరించాలని పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్‌రెడ్డి సూచించారు. పరిగి మండలం మాదారం గ్రామంలో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా శుక్రవారం విజేత జట్టుకు ఎమ్మెల్యే బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చిన్నప్పటి నుంచే క్రీడల్లో పాలుపంచుకోవాలన్నారు. క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు టోర్నమెంట్‌లు చక్కటి వేదికలని తెలిపారు. ప్రతి క్రీడాకారుడు గెలుపు, ఓటమి రెండింటినీ క్రీడాస్ఫూర్తితో స్వీకరించడం ద్వారా మరింత ఉత్తమ క్రీడాకారులుగా ఎదుగుతారని అన్నారు. క్రీడాభివృద్ధికి తనవంతు సహకారం అందజేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

మర్పల్లి, జనవరి 19: మండల పరిధిలోని పట్లూర్ గ్రామంలో మ్యాతరి నర్సింహులు, తుమ్మలపల్లి గ్రామంలో పసుల గాలమ్మ అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. ఎస్‌కేఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి బాధితు కుటుంబాలకు చెరో రూ. ఐదు వేల చొప్పున రూ.10 వేలు పంపగా పట్లూర్‌లో ఎంపీటీసీ స్వప్నసురేశ్, తుమ్మలపల్లిలో నాయకుడు పాండు బాధితుల కుటుంబ సభ్యులకు నగదును అందజేశారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పరామర్శ



ధారూరు, జనవరి 19: మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ మొగిలి మహిపాల్ రెడ్డి, బంట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త పి.చంద్రయ్య మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల నాయకులు వేణుగోపాల్ రెడ్డి, నరోత్తంరెడ్డి, ప్రవీణ్‌కుమార్, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎన్నికలకు అన్ని పార్టీలు సహకరించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్, జనవరి 19 : రానున్న పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో వివిధ పార్టీల ప్రతినిధులతో ఆయన పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, ఓటరు నమోదు, సవరణలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను సక్సెస్ చేసిన విధంగానే లోక్‌సభ ఎన్నికలనూ జయప్రదం చేయాలన్నారు. స్పెషల్ సమ్మరి రివిజన్‌లో భాగంగా ఈనెల 20, 21 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం జరు గుతుందని.. అందులో బీఎల్‌వోలు అందుబాటులో ఉండి దరఖాస్తులను స్వీకరిస్తారని.. అందువల్ల 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురితమైనందున ఏమైనా అభ్యంతరాలు, సవరణలు ఉంటే ఈనెల 22 వరకు తెలపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎలక్షన్ సెక్షన్ సిబ్బంది, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ఓటరు నమోదు

ధారూరు, జనవరి 19: మండల పరిధిలోని గ్రామ పం చాయతీ పరిధిలో శని,ఆదివారాలు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ భువనేశ్వర్ శుక్రవారం తెలిపారు.

## కిక్ బాక్సింగ్‌లో సత్తా చాటాలి



పోటీలకు వెళ్తున్న విద్యార్థినులతో ఎస్‌వో రాధిక, మాస్టర్ సాయిలు

బొంరాస్‌పేట, జనవరి 19: ఈ నెల 20, 21వ తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీల్లో కేజీబీవీ విద్యార్థినులు సత్తా చాటాలని దుద్యాల మండలం చెట్టుపల్లితండా కేజీబీవీ పాఠశాల ఎస్‌వో రాధిక, బాక్సింగ్ మాస్టర్ సాయిలు అన్నారు. పాఠశాల నుంచి 20 మంది విద్యార్థినులు పోటీల్లో పాల్గొంటుండగా వారంతా శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు విద్యార్థినులను అభినందించి పోటీలలో బాగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బీఎల్‌వోలతో తహసీల్దార్ సమావేశం



బీఎల్వోల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

కులకచర్ల, జనవరి 19: 18 ఏండ్లు నిండిన యువతీయువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని చౌడాపూర్ తహసీల్దార్ ప్రభు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఓటు హక్కు లేని వారితో దరఖాస్తు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది వెంకటగిరి, లింగప్ప, ఆయా గ్రామాల బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కులకచర్ల స్టేట్ బ్యాంకు మేనేజర్ వినోద్‌కుమార్

కులకచర్ల, జనవరి 19: వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రధా ని మోదీ అందిస్తున్న కేంద్రప్రభుత్వ పథకాలపై మండలంలోని పీరంపల్లిలో కులకచర్ల స్టేట్ బ్యాంకు ఆధ్వర్యంలో మేనేజర్ వినోద్‌కుమార్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మహిళలకు ఉచితంగా ఉజ్వల గ్యాస్, ఉచిత రేషన్ బియ్యం, ముద్ర లోన్స్, జీవన్‌జ్యోతి, సురక్షా యోజన పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పీరంపల్లి రాజు, గ్రామస్తులు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## రోజుకు 3వేలు అనగానే..

బంజారాహిల్స్, జనవరి 19: 'రోజుకు రూ.3వేలు సంపాదించాలని ఉందా'... అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ప్రకటనను నమ్మిన ఓ యువకుడిని దోచుకున్నారు సైబరేనేరగాళ్లు. బంజారాహిల్స్ రోడ్ నం. 12లో ఉంటున్న దినేశ్‌కు ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఉద్యోగ ప్రకటన కనిపించింది. ఆన్‌లైన్‌లో పనిచేస్తూ రోజుకు రూ. 3వేలు సంపాదించవచ్చంటూ ఉండటంతో లింక్ ఓపెన్ చేశాడు. అతడికి కొన్ని టాస్కులు ఇచ్చి.. కొంత డబ్బులు పంపారు. ఆ తర్వాత మరింత పెట్టుబడి పెడితే ఎక్కువ లాభం వస్తుందంటూ నమ్మించి...సుమారు రూ.26 వేలు కాజేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**PUBLIC NOTICE**

This is to inform to the general public that my client is intending to purchase the notice schedule property from its rightful owners for valuable consideration. My client further states that the general public are hereby informed that if anybody is having any objection in connection with the sale transaction that may be entered between my client and the rightful owners of the notice schedule land, may send their objections within ten (10) days from the date of this publication to me. My client further states that if no objections are received within ten (10) days my client will proceed with the sale transaction with the rightful owners of the notice schedule property.

**Schedule of Property**

All that the lands to an extent of Ac.360-75 Gts in Sy. Nos. 73 to 79 and 82/ Part to 101 situated at Bacharam Village, Hayathnagar Mandal, Ranga Reddy District in one compact block having boundaries on East-Neighbor's land; West - Hills; North- Main Road and South- Neighbors land.

**Gandham Bhaskar,** Advocate
10-5-24, Mahara Block, Garden Towers,
Masab Tank, Hyderabad - 500 028
Telangana State, Mob: 98494 37818
bhaskar.counsel@gmail.com

# స్పీకర్ సహకారంతో మున్సిపల్ అభివృద్ధి

◆ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల



వార్డుల్లో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

వికారాబాద్, జనవరి 19 : స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సహ కారంతో వికారాబాద్ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తెలిపారు. శుక్రవారం స్పీకర్ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని 1,10,12వ వార్డుల్లో పర్యటించారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను నోట్ చేసుకున్నారు. ఈ సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధా కర్‌రెడ్డి, మున్సిపల్ కమిష నర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, కౌన్సిలర్లు వేణుగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కాం గ్రెస్ నాయకులు రెడ్యా నాయక్, దీపు, సందీప్, మున్సిపల్ సిబ్బంది ఉదయ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### పాఠశాల సమస్యలపై స్పందించిన స్పీకర్

పట్టణంలోని అనంతగిరిపల్లి ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు సక్రమంగా లేకపోవడంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం స్పందించారు. పాఠశాలలో బాలికలకు మౌలిక వసతులు, మరుగుదొడ్లు సక్రమంగా లేవని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న స్పీకర్ ఈ విషయంపై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆదేశించారు. దీంతో పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధా కర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, కౌన్సిలర్ మురళి తో కలిసి పాఠశాలను సందర్శించారు. సమస్యలు తెలుసుకొని పరిష్క రించేందుకు వెంటనే సంబంధిత అధికారులకు వివరిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యా యుడు రాజశేఖర్‌కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్యానాయక్, రాజు నాయక్, ప్రదీప్ (దీపు), సందీప్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## బహుమతి వచ్చిందంటూ..

వెంగళరావునగర్, జనవరి 19 : బహుమతి వచ్చిందంటూ బురిడీ కొట్టించి ఓ ప్రభుత్వ ఉద్యోగి నుంచి రూ.35 వేలను సైబర్ మోసగాళ్లు కాజేశారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. సచివాలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేసే ఆర్.సాయి భావన స్మరణ్య ఆనంద్ (28)కు ఈనెల 17న ఎన్‌వోయూ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. బహుమతి గెల్చుకున్నారని ఆమెను నమ్మించారు. ఆ బహుమతి తీసుకోవాలంటే అమెజాన్‌లో రూ.5 వేలు విలువ చేసే వస్తువును కొనుగోలు చేయాలన్నారు. ల్యాప్‌టాప్ లేదా ఐ ఫోన్, ఎల్‌జీ ఫ్రిజ్ పంపుతామని నమ్మబలికారు. వారి మాటలు నమ్మి తొలుత రూ.6,499లను వెచ్చించి ఓ వస్తువు కొన్నారామె. జీఎస్‌టీ క్లియరెన్స్ పేరిట రూ.14,490 చెల్లించాలని..రీఫండ్ వస్తుందని మోసగాళ్లు చెప్పారు. మళ్లీ రూ.14,490లను జీ పే ద్వారా చెల్లించారామె. మొత్తం రూ.35,479లను చెల్లించినా ప్రయోజనం లేకుండా పోయింది. ఎంతకీ బహుమతి రాకపోవడంతో అనుమానించారు. ఇంకా డబ్బులు పంపాలని సైబర్ క్రిమినల్స్ ఫోన్లు చేస్తుండటంతో బాధితురాలు తాను మోసపోయానని గ్రహించి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073. NT-319415-All

**EDUCATION**

★ Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339. NT-319803-All

**CHANGE OF NAME**

★ I, KISTAYYOLLA PARMAREDDY, S/o. Ananth Reddy, Resident of H.No. 2-54, Ward No. 05, Mubarakpur (V), Nawabpet (M), Vikarabad (Dist.), Telangana-501 203 hereby Change My Name from KISTAYYOLLA PARMAREDDY to SAMA PARMA REDDY effective immediately per Affidavit Dated 18-01-2024. NT-313987

★ I, NAREGUDEM MADHURI, D/o. Naregudem Sanjeeva Reddy, Resident of H.No. 1-19/1, Chinchalpet (V), Nawabpet (M), Vikarabad (Dist.), Telangana-501 203 hereby Change My Name from NAREGUDEM MADHURI to SAMA MADHURI REDDY effective immediately per Affidavit Dated 18-01-2024. NT-313987

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PUBLIC NOTICE**

In the Court of the Hon'ble IV Addl. Dist. Judge, R.R. Dist. at L.B. Nagar
O.S. No. 775/2022

Between:
Smt. Kistapuram Yellamma ...Plaintiff
AND
Smt. Chincheti @ Karry Padmamma & others ...Defendants

To
1) P. Rammohan Rao S/o. Not known to the plaintiff aged major, Occ : Business, R/o. Plot No. 31/B, Shadnagar Town, R.R. Dist., ...Def. No.15
2) Smt. A. Haimavathi W/o. Veeresham aged about : 51 yrs., occ : Housewife, R/o. H.No. 25-78, Farooqnagar (V) (M), R.R. Dist., ...Def. No.17
3) K. Rajeshwar Rao S/o. Not known to the plaintiff aged major, Occ : Business, R/o. Plot No. 94/3, 95/A, Pargi Road, Shadnagar Town. ...Def No.20

That the above named plaintiff has filed the suit for partition against the defendants herein in respect of the property bearing Sy. No 240/UU admeasuring Ac. 2.23 gts., situated at Farooqnagar (V) & (M), R.R. Dist., bounded by E : Land of K. Veerappa W : Land of Satish N : R&B Pargi Road S : Land of Gopaiah & others. That the above case is posted to 24.01.2024 for your appearance failing which the Hon'ble Court may be proceed further in the interest of justice.

Sd/- **D. CHITTARANJAN DAS**
Advocate
Cell : 9849 984131

**బహిరంగ ప్రకటన**

కొనుగోలుదారులకు హెచ్చరిక ప్రకటన


ఈ ప్రకటన ద్వారా సమస్త ప్రజానీకమునకు తెలియపర్చటము ఏమనగా శ్రీమతి తిప్పాని సుస్మా, భర్త శ్రీధర్ రెడ్డి, నివాసము: రేగడి ఘనపూర్ గ్రామము, చేవెళ్ల మండలం గారు శ్రీ తిప్పని చంద్రశేఖర్ రెడ్డి మరియు తిప్పని గిరిధర్ రెడ్డి మరియు ఇతరుల పై పంపకము దావా సర్వే నెంబర్ 34/1/1/1 విస్తీర్ణము 3-27 (మూడు ఎకరాల ఇరవై ఏడు గుంటలు) రేగడి ఘనపూర్ గ్రామము, చేవెళ్ల మండలంలో గల భూమి మరియు ఇతర సర్వే నెంబర్లపై పంపకము దావా వేసి ఉన్నారు. ఈ దావా కేసు నెంబర్ OS361/2021 గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ చేవెళ్లలో పెండింగ్‌లో ఉన్నది. ఈ పై దావా పెండింగ్‌లో ఉన్న సమయములో శ్రీ చంద్ర శేఖర్ రెడ్డి గారు మరణించారు.

శ్రీ చంద్ర శేఖర్ రెడ్డి మరణించిన తరువాత తానే ఏకైక వారసురాలునని శ్రీమతి తిప్పాని సుస్మా గారు తహసీల్దార్ చేవెళ్ల గారి వద్ద సక్సెసైన్ గురుంచి అప్లయ్ చేసినారు. ఆ విషయము తెలిసిన వెంబడి ప్రతివాది అయినా శ్రీ గిరిధర్ రెడ్డి గారు గౌరవనీయ తెలంగాణ హై కోర్ట్‌లో WP No. 33988/2023 గల కేసు వేసినారు. గౌరవనీయ హై కోర్ట్ వారు తహసీల్దార్ చేవెళ్ల గారికి శ్రీమతి తిప్పని సుస్మా గారు పెట్టిన దరఖాస్తును రిజెక్ట్ చేయమని ఆదేశించారు, కానీ తిప్పని సుస్మా రెవెన్యూ అధికారులతో కుమ్మక్కు అయి తమ పేరుపై పట్టా చేసుకున్నారు. కావున ఆ పట్టా చెల్లనేరేదు, కానీ ఈ విషయాలను తెలియచేయకుండా శ్రీమతి సుస్మా గారు సర్వే నెంబర్ 34/1/1/1 విస్తీర్ణము 3-27 గల భూమిని ఇతరులకు విక్రయించటానికి ప్రయత్నము చేయుచున్నారు అని తెలిసినది. కావున కొనుగోలుదారులందరికి హెచ్చరిక ప్రకటన జారీ చేయడమైనది.

శ్రీ చంద్ర శేఖర్ రెడ్డి గారు తన జీవిత కాలములో వీలునామా ద్వారా పై సర్వే నెంబర్‌ను శ్రీ గిరిధర్ రెడ్డి గారికి వ్రాయించి ఇచ్చినారు. కావున శ్రీమతి సుస్మా గారికి ఎలాంటి హక్కులు లేవు మరియు గౌరవ సీనియర్ సివిల్ కోర్టులో కూడా కేసు పెండింగ్‌లో ఉన్నది. కావున సర్వే నెంబర్ విస్తీర్ణము 3-27 రేగడి ఘనపూర్ గ్రామము, చేవెళ్ల మండలంలో గల భూమిపై ఎలాంటి లావాదేవీలు జరపకూడదు అని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియ చేయటమైనది ఒకవేళ ఎవరైనా కొనుగోలు చేస్తే ఎలాంటి హక్కులు సంక్రమించవు మరియు వారే బాధ్యులగుదురు, వారిపై చట్టరీత్య చర్య తీసుకోబడును.

సం/- ఎం. మహేశ్వర్, అడ్వకేట్
ప్రతివాది న్యాయవాది,
వికారాబాద్. సెల్: 9440392970

## ఆలయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు



దస్తగిరిపేటలోని వేంకటేశ్వర ఆలయ భూములను పరిశీలిస్తున్న అధికారులు

తాండూరు రూరల్, జనవరి 19 : ఆలయ భూములను కబ్జా చేస్తే సహించేదిలేదని దేవాదాయ శాఖ అడిషనల్ కలెక్టర్ అనిత హెచ్చరించారు. శుక్రవారం తాండూరు మండలం, దస్తగిరిపేట గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ భూములను పరిశీలించారు. ఆలయ భూములు అక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయానికి చెందిన భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం విస్తీర్ణం 57 ఎకరాల 29 గుంటల భూమి ఉందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా భూముల్లో బోర్డు ఏర్పాటు చేశారు. ఈ భూములన్నీ దేవాలయానికి చెందినవిగా స్పష్టం చేశారు. ఏవరైనా ఆక్రమించేందుకు యత్నిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో శేఖర్‌గౌడ్, వడ్డే శ్రీనివాస్, అంబరీస్ ఉన్నారు.

## 22న మహా శోభాయాత్ర

పరిగి, జనవరి 19: అయోధ్యలోని శ్రీ రామాలయంలో శ్రీ రాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఈనెల 22వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు పరిగిలోని శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయం నుంచి మహా శోభా యాత్ర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఇసుక వేలంతో ఆదాయం

బొంరాస్‌పేట, జనవరి 19 : మండలంలోని మహంతిపూర్ గ్రామంలో పోలీసులు, రెవె న్యూ సిబ్బంది స్వాధీనం చేసుకున్న 20 ట్రా క్టర్ల ఇసుకను శుక్రవారం వేలం వేశారు. వేలంలో 10 మంది పాల్గొనగా మహంతిపూర్‌కు చెందిన రామకృష్ణ రూ. 60, 500 లకు ఇసుకను సొంతం చేసుకున్నాడు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్, ఎస్సై శం కర్, ఆర్ఐ రవిచారి పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 91827 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962